నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 4 ఏప్రిల్ 2025
పేజీలు 8
గుంటూరు పల్నాడు



# ఇచ్చిన మాట ప్రకారమే...
# పేదలకు పట్టాభిషేకం!

**మంగళగిరి మేజర్ న్యూస్**

గతంలో మంగళగిరిలో జెసిబి పాలన చూశాం, ఎన్ డిఎ అధికారంలోకి వచ్చాక దశాబ్ధాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి ఉచితంగా శాశ్వత పట్టాలు అందించాలని నిర్ణయించాం, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని ఈరోజు ఉండవల్లిలో తొలిపట్టాను అందజేశానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో గత పదిహేనేళ్లుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్రి గోవిందు కుటుంబానికి మంత్రి లోకేష్ ఇంటికెళ్లి బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ...మంగళగిరిలో పాదయాత్ర నిర్వహించిన సమయంలో ఇక్కడ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కీలకమైన హామీ నెరవేర్చా. మంగళగిరి నియోజకవర్గంలో అటవీ, దేవాదాయ, రైల్వే, ఇరిగేషన్ భూముల్లో స్థానిక ప్రజలు దశాబ్ధాలుగా ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. వీరిని వేరే ప్రాంతాలకు పంపితే అక్కడకు వెళ్లి ఇల్లు నిర్మించుకోవడం ఎంతో వ్యయప్రయాసలతో కూడిన పని. వారి కష్టాలు చూశాకే అధికారంలోకి వచ్చాక బట్టలు పెట్టి మరీ శాశ్వత పట్టాలు ఇస్తానని చెప్పాను, ఆ హామీని ఈరోజు నెరవేర్చుతున్నందుకు ఆనందంగా ఉంది. తొలివిడతగా 3వేలమంది శాశ్వత పట్టాలు అందజేస్తున్నాం.

**ఘనవిజయంతో నా బాధ్యత పెరిగింది!**

2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి తొలిసారి పోటీచేసి 5,300 ఓట్లతేడాతో ఓడిపోయాను. మొదటి రోజు బాధపడ్డా, రెండో రోజునుంచి మంగళగిరి ప్రజల మనసు గెలిచేందుకు ప్రయత్నించా. గత అయిదేళ్లుగా సొంత నిధులతో నియోజకవర్గంలో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశా. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచిత తాగునీటి ట్యాంకర్లు, సొంత డబ్బుతో ఉచితంగా గ్రావెల్ రోడ్ల మిగతా 3వ పేజీలో

- దశాబ్ధాల సమస్యను 10నెలల్లో పరిష్కరించా
- అహర్నిశలూ కష్టపడి మంగళగిరి ప్రజల మనసుగెలిచా
- నా మెజారిటీ కంటే వారి ఓట్లు తక్కువ... వారి మాటలను పట్టించుకోను
- మన్ ఫెసిలిటీ సెంటర్, జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుకు ప్రణాళికలు
- త్వరలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన
- ఉండవల్లి విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

## ఇసుక తవ్వకాలకు అనుమతులు
# వెంటనే ఇవ్వండి

### జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో రీచ్ లలో ఇసుక తవ్వకాలకు సంబంధించి అవసరమైన అనుమతులు, ఇతర ప్రక్రియలు నిర్దేశిత సమయంలో పూర్తి చేసి ప్రజల అవసరాలకనుగుణంగా ఇసుక సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని డిఆర్సి సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ సమావేశ ఎజెండా అంశాలకు సంబంధించి మాట్లాడుతూ ఇసుక తవ్వకాలకు బోట్స్ మెన్ సొసైటీ కి కేటాయించే రాయిపూడి డి-సిలిటేషన్ పాయింట్ పర్యవేక్షణ ఏ శాఖ పరిధిలోకి వస్తుందో రాష్ట్ర మైనింగ్ శాఖ అధికారులను సంప్రదించి తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. బొమ్మువారిపాలెం-16 ఓపెన్ శాండ్ రీచ్ మైనింగ్ ప్లాన్ ను రూపొందించి టెండర్ షెడ్యూల్ ను సిద్ధం చేయాలన్నారు. గుండెమెడ ఓపెన్ శాండ్ రీచ్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం బిడ్ లు ఆహ్వానించి ఏప్రిల్ 16 నాటికి అర్హత గల బిడ్డర్ కు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద నదులు ఇసుక నిల్వల కోసం హైడ్రో గ్రాఫిక్ సర్వే కోసం ఈఈ, కేసి కెనాల్ డివిజన్ కు జిల్లా వాటా కింద రూ.24 లక్షలు మంజూరు కు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక సరఫరా చేసే కేంద్రాల వద్ద పర్యవేక్షణ కోసం సంబంధిత తహసీల్దార్ల ద్వారా రెవెన్యూ ఉద్యోగులను మైనింగ్ అధికారులు నియమించుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా మైన్స్ జియాలజీ అధికారి(ఇంచార్జ్) నాగిని, గుంటూరు ఆర్టిఓ జి.ఎస్.ప్రసాద్, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డీడీ వందనం, జిల్లా పంచాయతీ అధికారి సాయి కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, ఇ.ఇ. కేసి డివిజన్ కన్జర్వేటీవ్ రవి కిరణ్, ఏపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ ఎండి.నజీమా బేగమ్, తహశీల్దార్లు సిద్ధార్ధ, డి సీతారామయ్య, సునీత, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.




# పేదరిక నిర్మూలన కోసమే పీ4 లక్ష్యం

### జీరో పావర్టీ - పేదరిక రహిత సమాజమే చంద్రబాబునాయుడు లక్ష్యం
### ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

"సమాజంలోని ఆర్థిక అసమానతలు తగ్గించి, ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అందరి ఇళ్లలో సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయి. స్వర్ణాంధ్ర - 2047 విజన్‌లోని పది సూత్రాల్లో మొదటిది.. జీరో పావర్టీ- పేదరిక రహిత సమాజం. పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన విధానమే ఈ పీ4 మోడల్. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్- పార్ట్నర్షిప్. అంటే ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతో పాటుగా ప్రజలను కూడా భాగస్వామ్యం చేయడమే ఈ పీ4 ఉద్దేశం. దేశంలో ఇప్పటి వరకూ ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్య విధానం ఉండగా.. అందులో ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలనేదే సీఎం చంద్రబాబునాయుడి ఆలోచన." అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. "దేశంలో సంపద సృష్టి జరుగుతున్నా అది కొందరి చేతుల్లోనే ఉండిపోతుంది. ఈ పీ4 విధానం అమలు చేస్తే అట్టడుగు వర్గాలు అభ్యున్నతికి తోడ్పడి ఫలితంగా పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది. దేశంలో పేదరికాన్ని నిర్మూలించాలంటే ఇదే మార్గమని గత జులైలో ఢిల్లీలో జరిగిన మిగతా 3వ పేజీలో

## పశు బీమా నిబంధనల సవరణ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న పశు బీమా పథకము గుంటూరు జిల్లాలో కూడా అమలు చేస్తారు గత సంవత్సరం అనగా 20024-25లో ప్రభుత్వం విడుదలచేసిన ప్రీమియం మొత్తం రూ.17,00,000లతో ఇప్పటివరకు రూ.11,25,696 లను వినియోగించగా, 793 పశువులకు బీమచేయుట వలన 488 రైతులకు లబ్ధి చేకూర్చటం జరిగినది. ప్రస్తుతం ఈ ఆర్థిక సంవత్సరము అనగా ఏప్రిల్ 1, 2025 నుండి రైతు వాటా 20% నుంచి 15% వరకు ప్రీమియం ను ప్రభుత్వం తగ్గించింది. క్రొత్తగా ప్రకటించిన బీమా నియమాలను అనుసరించి ఉదాహరణకు పాడి గేద/ ఆవు విలువ రూ.30000 లు గా ఉంటే 3 సంవత్సరాలకి ప్రీమియం మొత్తం రూ.1920లుగా నిర్ధారించి రైతు వాటాగా రూ288 లు మాత్రమే భరించాలసి ఉంటుంది. అదేవిధంగా ఒక గొర్రె / మేక / పందికి సంబందించి బీమా గరిష్టంగా రూ.6000/-లకుగాను ప్రీమియం మొత్తం రూ. 180/-లు ఉండగా సంవత్సరానికి రైతు వాటాగా రూ.27లు, 2 సంవత్సరాలకి రూ 40లు, అదే 3 సంవత్సరాలకైతే రూ. 56లు ప్రీమియంగా చెల్లించాలసి ఉంటుంది. తెల్ల రేషన్ కార్డుల వారికే కాకుండా అందరి రైతులకు ఈ బీమా వర్తిస్తుంది. గతంలో ఒక రైతు కి 5 పాడి పశువులు బీమా కి అర్హతగా ఉంటే ప్రస్తుతం 10 పాడి పశువులకు అవకాశం కల్పించారు, అదేవిదంగా గతంలో ఒక రైతుకీ 50 గొర్రెలు/మేకలు కు గరిష్ట పరిమితి ఉంటే ప్రస్తుతం 100 గొర్రెలు/మేకలుకు గరిష్ట పరిమితిని పెంచారు. ఈ పశు బీమా పథకం ద్వారా పశువు ప్రమాదము వలన గాని, వ్యాధుల వలన గాని, లేదా ప్రకృతి వైపరీత్యాల వలన గాని మరణించిన చో ఈ బీమా వర్తిస్తుంది. కావున పశు పోషకులు ఈ పశు బీమా పథకం గురించి వివిధ మండలాలలో ఉన్న పశు వైద్యశాలలు / గ్రామీణ పశు వైద్యశాలలు / రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలి

**ఎస్ ఈ డాక్టర్ పి.విజయ్ కుమార్**



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** గురు వారం రోజు విద్యుత్ శాఖ ఎస్ ఈ డాక్టర్ పి విజయకుమార్ పిడుగురాళ్ల పట్టణ గ్రామీణ పరిధిలోని విద్యుత్ అధికారులతో రూరల్ ఎలక్ట్రిసిటీ కార్యాలయము నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించాలని, పెండింగ్ వర్క్స్ పూర్తి చేయాలని సూచించారు. కరెంటు బిల్లులు వసూలులో అలసత్వం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణ పరిధిలో జానపాడు, రూరల్ పరిధిలో జూలకల్లు సబ్ స్టేషన్ లను తనిఖీ నిర్వహించారు. వేసవికాలంలో లోడ్ పెరగ నున్నదని దానికి అందరు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. 50 శాతం అదనపు లోడు సబ్సిడీ స్కీమ్ ను గృహ వినియోగ దారులు అందరూ వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి నాగ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ సింగయ్య, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడు ప్రభుదాస్ కుటుంబానికి ఆర్థిక సాయం



**మాచర్ల ప్రతినిధి/ విజయపురిసౌత్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జక్కి ప్రభుదాస్ కుటుంబానికి స్థానిక మాల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మాల సంఘం నాయకులు బొబ్బిలి చంద్ర శేఖర్,కట్టారాజు రూ.14000 నగదును మృతుని కుటుంబానికి అందజేశారు. అనంతరం బొబ్బిలి చంద్రశేఖర్ మాట్లాడుతూ జక్కి ప్రభుదాస్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం అన్నారు. ఆయన కుంటుబానికి అండగా ఉంటామని తెలిపారు.

## ఘనంగా చత్రపతి శివాజీ వర్ధంతి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని మహారాష్ట్ర వీధిలో చత్రపతి శివాజీ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి మాజీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అన్నం బాలసుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కొత్త రామకృష్ణ మాట్లాడుతూ హిందూ తత్వాన్ని పెంపొందించే విధంగా చత్రపతి శివాజీ తన జీవితాన్ని అర్పించారని అలాంటి గొప్ప వారి జయంతి వర్ధంతి జరుపుకోవటం హిందువులుగా మన బాధ్యతని తెలియజేశారు. అన్నం బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ చత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టించి మహారాష్ట్ర వీధి వారు ఎంతో గొప్ప పని చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెక్క రవికుమార్, దేవరశెట్టి రఘు కిషోర్, ఫిరోజి, శివాజీ,

# అందరికీ నష్టపరిహారం అందిస్తాం

- పారదర్శకంగా శారదా కాలనీ రోడ్డు విస్తరణ పనులు
- ఇళ్లు, దుకాణాలు కోల్పోతున్న వారితో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఎన్నో రోజులుగా రోడ్డు విస్తరణ లేక నరకం అనుభవిస్తున్న శారదా కాలనీ వాసులకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సహకారంతో పరిష్కారం దొరి కింది. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని బొంగరాల బీడు నుంచి శారదా కాలనీ వరకు 33 అడుగుల రోడ్డును 60 అడుగుల మేర విస్తరించే ందుకు మార్గం సుగమమం అయింది. రోడ్డు విస్తరణలో ఇళ్లు, దుకాణాలు కోల్పోతున్న వారు, కమిషనర్, మున్సిపల్ అధికారులతో గురువారం ఎమ్మెల్యే నసీర్ సమావేశమయ్యారు. రోడ్డు విస్తరణ చేపట్టి నందుకు ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు విస్తరణ సందర్భంగా ఎవరికీ నష్టం జరగకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని ఎమ్మెల్యే నసీర్ వారికి హామీ ఇచ్చారు. మొత్తం 202 మంది రోడ్డు విస్తరణలో తమ దుకాణాలను, ఇళ్లను కోల్పోతున్నారని తెలిపారు. విస్తరణ అనంతరం వెంటనే టీడీఆర్ బాండ్లు అందజేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో గుంటూరు తూర్పు నియోజక వర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో గుంతల మయంగా మారిన రోడ్ల దుస్థితిని సమూలంగా మార్చేస్తున్నామని అన్నారు.

# స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు రవీంద్ర నగర్‌లోని ఈత కొలను (స్విమ్మింగ్ పూల్)ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఇంచార్జి మేయర్ సజిల గురువారం ప్రారంభించారు. గతంలో మరమ్మత్తులకు గురయ్యిన ఈ స్విమ్మింగ్ పూల్ ను సుమారు రూ 25 లక్షలతో అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చారు. ప్రధానంగా ఫిల్టర్ టాంక్లకు రిపేర్లు, టాయిలెట్ల నిర్మాణం, బిల్డింగ్ వెలుపల మరియు బయట రూ. 10 లక్షలతో అభివృద్ధి. స్విమ్మింగ్ పూల్‌లో ప్రధాన స్విమ్మింగ్ పూల్‌కు కొత్త టైల్స్ ఫ్లోరింగ్, సీలింగ్ & ఓవర్ స్లాబ్ ఫ్లోరింగ్‌కు మరమ్మతులు బిల్డింగ్ ఫ్రంట్ ఎలివేషన్‌కు పెయింటింగ్ రూ. 9.95 లక్షలతో పనులు. స్విమ్మింగ్ పూల్ ప్రాంగణానికి లైట్లు, మరుగుదొడ్లకు బ్యాలెన్స్ రిపేర్లు మరియు సైట్ యొక్క లెవలింగ్ కోసం రూ. 5.00 లక్షలతో పనులు చేపట్టటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ శ్యామల నగర్ లోని రవీంద్ర నగర్ లో ఎన్టీఆర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్ గతంలో అనేక రిపేర్ల కారణంగా వాడుకలో లేకుండా పోయింది. అయితే ఈ స్విమ్మింగ్ పూల్‌ను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, స్థానిక కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్ లతో కలిసి పరిశీలించటం జరిగింది. ఈ స్విమ్మింగ్ పూల్ కు మరమ్మతులు చేసి వాడుకలోకి తీసుకొని రావాలని నిశ్చయించుకోవటం జరిగింది. ఇందులో భాగంగా నేడు అతి స్వల్ప కాలంలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చాము. ప్రజలకు అవసరమయ్యే అన్ని వనరులను సమకూర్చటం కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుంది. ప్రజలు ఆయనకు బుద్ధి చెప్పినా కూడా అతనిలో ఎటువంటి మార్పు రాలేదు. చంద్రబాబునాయుడు గురించి జగన్ రెడ్డి ఇష్టానుసారం నోరుపారేసుకోవటం అదేవిధంగా వైసిపి నేతలు పీ-4 గురించి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తుల భాగస్వామ్యముతో అద్భుతమైన ఫలితాలు రాబోతున్నాయి. పీ-4 వలన ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యి, ఆర్థికముగా బలపడతారు. రాబోయే రోజుల్లో గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో పీ-4 ఫలితాలు చూడబో తున్నాము. దీని వలన రాజకీయంగా తాము బలహీనం అవుతామన్న భావనతో వైసిపి నేతలు విషప్రచారం చేస్తున్నారు. ఈ వైసిపి అండ్ కో కోసం కడపలో మానసిక వైద్యశాల ఒకటి ఏర్పాటు చేసి అక్కడికి తరలించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో దానియేలు, వేమా విజయ్ కాంత్, వై సుబ్రహ్మణ్యం, నాగ భూషణం, జెట్టి బాజీ బాబు, దామచర్ల శ్రీనివాస్, గూడపాటి రమేష్, శివ జ్యోతి, ఓంకార్ నాయుడు, లాల్ వజీర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్లోని ఆంజనేయపేట నందు తిరుపతమ్మ తల్లి దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానము నిర్వహించారు.

# యువతకు ఉపాధే లక్ష్యం : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎన్డీఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాజకీయాలకు అతీతంగా యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎస్‌కెబిఆర్ డిగ్రీ కళాశాల నందు ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజం అమర రాజా సంస్థ ఆధ్వర్యంలో జేబీఆర్ మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. యువత భావదారిద్ర్యం నుంచి బయటపడి.., ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలను అందిపుచ్చు కోవాలని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఎంతో కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు బాసటగా నిలవాలని కోరారు. యువత ఉపాధే లక్ష్యం, సేవా దృక్పంథంతో మాజీ ఎంపీ గల్లా జయదేవ్ అమర రాజ సంస్థను స్థాపించి., వేల మందికి ఉపాధినిచ్చి.., ఆదుకుంటున్నారని వివరించారు. రాజకీయాల్లో సేవే ప్రధానం అని చాటి చెప్పిన గల్లా జయదేవ్ అందరికీ స్ఫూర్తి అని కొనియాడారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గల్లా కుటుంబం చేస్తున్న సేవలు అభినందనీయ మన్నారు. మాచర్ల నియోజకవర్గం యువత కోసం ప్రాథమికంగా 10 వేల ఉద్యోగాల కల్పనకు అనేక పరిశ్రమలు, ఐటీ కంపెనీలతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందన్నారు. అమర రాజాలాంటి మంచి సంస్థలు ఇస్తున్న ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గత ఆరాచక పాలనలో యువత రోడ్డున పడ్డారు! గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వలన అమరరాజ కంపెనీ పక్కరాష్ట్ర లకు తరలివెళ్ళింది దని, తద్వారా దాదాపు 10 వేల మంది యువత ఉద్యోగం లేక రోడ్డున పడ్డారని ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వ పాలన ప్రారంభమైన అతి తక్కువ సమయంలోనే పరిశ్రమలకు స్వర్గధా మంలా ఇక్కడ పరిస్థితులను చక్కదిద్దు తున్నారని ఆయన చెప్పారు. దోచుకోవడం, దాచుకోవడం, పంచుకోవడం మాత్రమే తెలిసిన జగన్ రెడ్డికి అభివృద్ధిలో అవినీతి చూడడం బాగా తెలుసు అని ఎద్దేవా చేశారు. పల్నాడు పారిశ్రామికంగా ఎదుగుతోంది! పల్నాడు ప్రాంతం పారిశ్రా మికంగా పురోగమించేందుకు నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎంతో కృషిచేస్తున్నారని, ఆయనతో కలిసి ఎన్నో పరిశ్రమల స్థాపనలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. ప్రాంతాలు పారిశ్రామికంగా ఎదిగినప్పుడే యువతకు స్థానికంగా ఉపాధి దొరకుతోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో సిస్టమ్ తీసుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు. మాచర్ల నియోజకవర్గం వ్యాపార, పారిశ్రామిక రంగాలు ఉన్నతంగా ఎదగాలని, అందుకు తగిన మౌలిక వసతులను సిద్ధం చేస్తున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం మెగా జాబ్ మేళాలో 600 మంది నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఎంపికైన 380 మంది ఎమ్మెల్యే జూలకంటి చేతులమీదిగా కంపెనీ ఎంపికా ధృవపత్రాలను అందుకున్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సాగు విధానాలపై సంతృప్తి వ్యక్తం చేసిన కేరళ రైతుల బృందం



**గుంటూరు, మేజర్ న్యూస్**

గుంటూరు జిల్లాలో "ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం" (ఏపీసీఎన్ఎఫ్)ద్వారా అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన కేరళ రైతుల బృందం గురువారం సంతృప్తిని వ్యక్తం చేసింది. రెండవ రోజు గురువారం (3 వ తేదీ ఏప్రిల్ ) గుంటూరు జిల్లాలో పర్యటించింది. వీరిని జిల్లా డిపిఎం రాజకుమారి, టీ ఎల్ శ్రీనివాసు, టీ ఎల్, ఎన్ఆర్వో హుమాయూన్లు స్వాగతం చారు. కేరళ రైతు బృందం తొలుత మంగళగిరి మండలంలోని నూతక్కి గ్రామంలో రైతు శ్రీనివాస్ రెడ్డి క్షేత్రాన్ని సందర్శించి ప్రకృతి వ్యవసాయం విధానంలో సాగు చేస్తున్న అరటి ఏ గ్రేడ్ నమూనా అంతర పంటలను పరిశీలించారు. ఆకుకూరలు, కూరగాయల పంటల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో దాగివున్న శాస్త్రీయతను ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి, థిమాటిక్ లీడ్ శ్రీనివాసులు వివరించారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో బృందం సభ్యుల అనుమానాలను నివృత్తి చేశారు. కౌలు రైతు మల్లికార్జున సాగుచేసిన బంతి, రాటూన్ రకం అరటి పంటలను పరిశీలించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం సాగు విధానాలు, పెట్టుబడి, రాబడి తదితర విషయాలను రైతు కుటుంబం తో అడిగి తెలుసుకున్నారు. తదనంతరం కొల్లిపర మండలంలోని దావులూరి పాలెం గ్రామంలో హెల్త్ అండ్ న్యూట్రిషన్ విధానాలను, ప్రకృతి వ్యవసాయం లో మహిళా సంఘాల సభ్యుల పాత్రను గురించి తెలుసుకున్నారు. అలాగే రైతు వసంతకు చెందిన పసుపు ఏ గ్రేడ్ మోడల్, న్యూట్రి గార్డెన్ సందర్శించిన రైతు బృందం సంతృప్తిని వ్యక్తం చేశారు.

## నేడు ఎన్టీఆర్ స్టేడియంలో లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 2024-25 ఏడాదికి సంబంధించి ఆన్ లైన్ బెనిఫిషియరీ మేనేజ్మెంట్, మోనిటరింగ్ సిస్టం (ఓబిఎంఎంఎస్)లో ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఈ నెల 4వ తేదీ (శుక్రవారం) ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓబిఎంఎంఎస్ ద్వారా ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ కాపీ, విద్యార్హతలు, కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, బ్యాంక్ పాస్ బుక్, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్ల జిరాక్స్ కాపీలు, ఒక పాస్ పోర్ట్ ఫోటోతో నిర్దేశించిన క్యాంప్ కు హాజరు కావాలని కోరారు.

## ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఏపి డ్రోన్ కార్పొరేషనను.. ఏపీ ఫైబర్నెట్ లిమిటెడ్ నుంచి విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించనుంది. అనకాపల్లి జిల్లాలోని డీఎలపురం వద్ద క్యాపిటివ్ పోర్టు ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. ఏపీ మీడియా అక్రిడేషన్ నిబంధనలు-2025కి ఆమోదించారు. ఇక నుంచి మీడియా అక్రిడేషన్ కు కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయి. ఆర్సెలార్ మిట్టల్ ఇండియా లిమిటెడ్ స్టీల్ ఉత్పత్తి ప్రతిపాదనకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. ఈ స్టీల్ ప్లాంట్ వల్ల ఉద్యోగ అవకాశాలు భారీగా పెరగనున్నాయి. వైజాగ్ స్టీల్ ప్లాంట్ను అభివృద్ధి చేయడానికి అన్ని

### ఏపీ మీడియా అక్రిడేషన్ నిబంధనలు-2025కి ఆమోదం

చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి పార్థసారధి స్పష్టం చేశారు. త్రీ స్టార్, ఆ పైబడిన హోటళ్లకు బార్ లైసెన్స్ ఫీజులు కుదింపునకు ఆమోదం తెలిపారు. బార్ లైసెన్స్ ల ఫీజును రూ.25 లక్షలకు కుదిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్, రూ.710కోట్ల హడ్కో రుణానికి ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. నాగార్జునసాగర్ లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రతిపాదన, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఆమోదం. జలహారతి కార్పొరేషన్ ద్వారా పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రూపకల్పకు కూడా అంగీకారం తెలిపారు. ప్రతి ఏడాది 1000 నుంచి 2000 టీఎంసీల నీరు వృధాగా పోతుందటంతో, రాయలసీమ అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ అత్యవసరమని కేబినెట్ అభిప్రాయ పడింది. గ్రామీణాభివృద్ధి కోసం అధికారులు నేరుగా గ్రామాల్లో ఉండి ప్రజల సమస్యలను అర్థం చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఏపీ మీడియా అక్రిడేషన్ నిబంధనలు-2025కి ఆమోదించారు. ఇక నుంచి మీడియా అక్రిడేషన్కు కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయి. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో చంద్రబాబు విడిగా మాట్లాడారు. రాజకీయ అంశాలపై మంత్రులతో మాట్లాడారు. ఇటీవల జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి కేసులో రాజకీయం చేయాలని చూశారని..కానీ ప్రతి చోటా సీసీ ఫుటేజీ సాక్ష్యంగా ఉందన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

## పేదరిక నిర్మూలన కోసమే పీ4 లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నీతి అయోగ్ సమావేశంలో చంద్రబాబునాయుడు ఈ విధానం గురించి ప్రతిపాదించారు. పేదరికం కారణంగా సమాజంలో ఏ ఒక్కరు వెనుకబడకుండా రాష్ట్రంలోని పౌరులందరికీ సమాన అవకాశాలు, సామాజిక భద్రతను కల్పించడం, ఎటువంటి లింగ బేధం లేకుండా అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడం, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అవకాశాలను కల్పించడం ఈ విధానం ముఖ్య ఉద్దేశం. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు 1995లో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది జీవితాలు మారాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా నాడు తీసుకొచ్చిన పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్షిప్ (పీ-3) విధానంతో ఉపాధి, సంపద సృష్టి జరిగింది. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు సైతం నాటి అవకాశాలతో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అనేక వర్గాల వారు దేశ, విదేశాల్లో మంచి స్థానాలకు వెళ్లారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటికీ మన రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలో ఉన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. వీరి స్థితి గతులను మార్చేందుకు, సమాజాన్ని శక్తిమంతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పుడు పీ-4 విధానాన్ని తీసుకొచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం తోడైతేనే ప్రగతికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపుమాపాలనే లక్ష్యం నెరవేరుతుంది. తమ శక్తియుక్తులతో, ప్రభుత్వ పాలసీతో అత్యున్నత స్థానాలకు చేరుకున్న 10 శాతం మంది ప్రజలు.. అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనిచ్చి, పైకి తేవాలి. ఎవరు ఎక్కడ స్థిరపడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఓ కుటుంబానికో, సమూహానికో, గ్రామానికో, ప్రాంతానికో చేయూత అందించి వారి జీవన ప్రమాణాలు పెంచవచ్చు. పొరుగువారికి సాయం చేయడం ద్వారానే ఆయా వ్యక్తుల విజయాలకు సార్థకత చేకూరుతుంది. నాడు జన్మభూమి స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలు గ్రామాల్లో అద్భుత ఫలితాలిచ్చాయి. నాడు చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుతో ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున ముందుకొచ్చి, అనేక గ్రామాల రూపురేఖలు మార్చారు. నేడు కూడా అదే స్ఫూర్తితో అట్టడుగున ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిస్తున్నారు." అని మోహనకృష్ణ పేర్కొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు పట్టాభిషేకం!

(మొదటి పేజీ తరువాయి)



నిర్మాణం, కరోనా సమయంలో ఆక్సిజన్, టెలీ మెడిసిన్ సేవలు, వైద్యసేవల కోసం ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలు, యువత కోసం మంగళగిరి ప్రీమియర్ లీగ్, ప్రతి గ్రామానికి స్పోర్ట్స్ కిట్స్ ఇచ్చాం. మంగళగిరి ప్లేగ్రౌండ్స్ ఏర్పాటుచేశాం. ఎన్నికల ప్రచారంలో 50వేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరా. నన్ను గెలిపిస్తే చంద్రబాబు, పవనన్నతో పోరాడి నిధులు తెస్తానని చెప్పా. మంగళగిరి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో 3వ అతి పెద్ద మెజారిటీ 91వేలతో నన్ను గెలిపించారు. ఈ ఘనవిజయంతో నాలో కసి, బాధ్యత పెరిగింది.

**మంగళగిరిలో 50 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పార్కులు, ప్లేగ్రౌండ్లు, రైతు బజార్లు అభివృద్ధి చేస్తున్నాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పైప్ లైన్ ద్వారా గ్యాస్ వంటి ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా శ్మశాన వాటికలు అభివృద్ధి చేస్తున్నాం. మంగళగిరిలో మోడరన్ రైతుబజార్ నిర్మాణం, లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆధునీకరణ, మంగళగిరి ప్రజల కల అయిన వంద పడకల హాస్పటల్ ను దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. త్వరలో వందపడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తాం. స్థానిక సంస్థల నిధులు, సిఎస్ ఆర్ ఫండ్స్ తో గత పదినెలల్లో మంగళగిరి నియోజకవర్గంలో 50 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.

**మంగళగిరిని టిడిపి కంచుకోటగా మారుస్తా..**

చేనేతలకు అధునాతన సాంకేతికతపై శిక్షణ, డిజైనింగ్ కోసం కేంద్రప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ ను ఏర్పాటుచేయ బోతున్నాం. స్వర్ణకారుల కోసం 75ఎకరాల్లో జెమ్స్ అండ్ జ్యులరీ పార్కు ఏర్పాటుచేసేందుకు ప్రణాళిక సిద్ధమవుతోంది. దీనివల్ల స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకోసం చిత్తశుద్ధితో బాధ్యతగా పనిచేస్తున్నాం. ఎపిలోనే మంగళగిరిని నెం.1గా నిలపాలన్నది మా లక్ష్యం. కుప్పం, హిందూపురం మాదిరి మంగళగిరిని తెలుగుదేశం పార్టీ కంచుకోటగా మారుస్తా. ఇందుకోసం గత పదినెలలుగా అహర్నిశలు కష్టపడుతున్నా. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేద ప్రజల రెండున్నర దశాబ్దాల కోరికను ఈరోజు నెరవేర్చా. మంగళగిరిని చూశాక రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతి నిధులపై వత్తిడి పెరుగుతుంది.

**3విడతల్లో అందరికీ శాశ్వత పట్టాలు**

ఈరోజు ఉండవల్లిలో రాజమండ్రి గోవిందు కుటుంబానికి ఇచ్చిన పట్టా రిజిస్ట్రేషన్ విలువ రూ.9లక్షలు. మార్కెట్ విలువ చాలా ఎక్కువగా ఉంటుంది. గతంలో మాదిరి బుల్డోజర్లతో ఇళ్లు కూల్చడం లేదు. పేదల దశాబ్దాల కల నెరవేరుస్తున్నాం. అటవీ భూముల్లో నివసించే వారికి ఆయాశాఖలతో మాట్లాడి జాగ్రత్తగా సమస్య పరిష్కరించాల్సి ఉంది. ఇందుకు కొంత సమయం పడుతుంది. మంగళగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్లో నివసించే ప్రజలకు మూడువిడతలుగా శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రస్తుతం 150 గజాల్లోపు ఉంటున్న 3వేలమందికి పట్టాలు ఇస్తున్నాం. 2వవిడతలో ఎండోమెంట్స్, రైల్వే భూముల్లో నివసించేవారికి ఇస్తాం, 3వవిడత మిగిలిన వారందరికీ పట్టాల అందజేతకు చర్యలు తీసుకుంటాం. కాల్వగట్లపై నివసించే వారికి ప్రత్యామ్నాయం కోసం ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని అన్వేషిస్తున్నాం. మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్, సిఆర్ డిఎ పరిధిల్లో ఉన్న గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం వేర్వేరు మోడల్స్ సిద్ధం చేస్తున్నాం. మంగళగిరిలో నాపై ప్రత్యర్థుల విమర్శలను పట్టించుకోవాల్సిన పనిలేదు. 2024 ఎన్నికల్లో నాకు వచ్చిన మెజారిటీ కంటే వారికి వచ్చిన ఓట్లు తక్కువ. కష్టపడి పనిచేసే మంగళగిరి ప్రజల మనసు గెలిచానని మంత్రి లోకేష్ చెప్పారు.

## గుంటూరులో 20 కేజీల గంజాయి పట్టివేత



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** నగరంలో 20 కేజీలు గంజాయి అమ్ముతూ ఇద్దరు వ్యక్తులు పట్టుబడిన ఘటన అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అరండల్ పేట సిఐ కె వీరస్వామి గురువారం రాత్రి తెలిపిన వివరాల ప్రకారం ఏటి అగ్రహారం నికి చెందిన పైర్ల కిరణ్ బాబు చెడు వ్యసనాలకు బానిసై గంజాయిని సేవిస్తూ అమ్మటం మొదలుపెట్టాడు. పోలీసులకు అందిన ముందస్తు సమాచారంతో బీహార్ కు చెందిన ఘోషల్ కుమార్ సింగ్ కు అరండల్ పేట జీరో లైన్ లోని మున్సిపల్ సులభ కాంప్లెక్స్ వద్ద గంజాయి అమ్ముతుండగా నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 20.6 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కిరణ్ బాబుపై ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 39 నార్కోటిక్ కేసులు నమోదు అయినట్లు వీరస్వామి తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ ఎమ్మార్వో తోపాటు ఎస్సై కృష్ణ బాజీ, తదితరులు పాల్గొన్నారు.

# అప్పు తీర్చమని అడిగితే.. తప్పుడు కేసులు బెదిరింపులు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

నరసరావుపేట లోని స్థానిక ప్రకాష్ నగర్ సిరి అపార్ట్మెంట్ నందు నివసించే అమర వెంకటేశ్వరరావు అనే వ్యక్తి అమర ఇంజనీరింగ్ కాలేజీ అధినేతగా ఉండేవాడు అతని పలుకుబడితో అతని సన్నిహితంగా ఉండే వారి వద్ద సుమారు 10 కోట్లు అప్పుగా తీసుకొని ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించాడు ఆ తరువాత కాలంలో ఆర్థిక సమస్యలతో అతను ఆత్మహత్య చేసుకోవడం జరిగింది అతని కాలేజీని కోర్టు వారు వేలంపాట వేసి బ్యాంకుకు చెల్లించవలసిన పైకము చెల్లించి మిగిలిన మొత్తాన్ని సొసైటీ పేరిట సుమారు నాలుగు కోట్లు బ్యాంకులో డిపాజిట్ చేసి ఉన్నారు ఆయన గత సంవత్సరం చనిపోయిన తర్వాత ఆయన భార్య అమర సుధారాణి వారి పిల్లలు కీర్తి సమీరా ప్రియాంక కుమారుడు వంశీ బాకీదారులతో సన్నిహితంగా ఉంటూ ఉన్న ఆస్తిని అమ్మి మీ బాకీలు తీరుస్తామని నమ్మబలుకుతూ వచ్చారు ఇటీవల నరసరావుపేటలో ఐపి పెట్టే వారి సంఖ్య బాగా పెరగటంతో వీళ్లు కూడా డబ్బులు ఎగ్గొట్టాలని దురాలోచనతో ఐపి పెట్టే వాళ్ళకి సహకరించే కొంతమంది ప్రోత్బలంతో బాకీలు ఎగవేయడానికి కుట్ర చేస్తున్నారు అందులో భాగంగానే గౌరవప్రదమైన వ్యక్తులు వారి కుటుంబాలపై తప్పుడు కేసులు పెట్టి వారి పరువు బజార్ కి వీడుస్తున్నారు ఈ క్రమంలో స్థానిక పెద్దలు కపిల్వాయి విజయకుమార్ గారు తదితరులు రంగంలోకి దిగి సదరు అమర సుధారాణితో మాట్లాడి ఇలా చేయడం పద్ధతి కాదు సామరస్యంగా సమస్యను పరిష్కరించు కోండి అని చెప్పిన మార్పు లేదు పైగా కొంతమంది అసాంఘిక వ్యక్తులను వారి సొసైటీలో చేర్చుకొని వారి ద్వారా బాకీలను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుంది అలాగే ఎస్పీ గారికి కూడా తప్పుడు సమాచారం ఇచ్చి తనపై దౌర్జన్యం చేస్తున్నారని తనకి రక్షణ కల్పించాలి అంటూ నాటకం ఆడుతుంది అలాగే వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టింది వాస్తవానికి అలా ఎవరు వారిపై దాడి చేయలేదని కేవలం డబ్బులు ఏ కొట్టడానికి మాత్రమే ఈ నాటకం ఆడుతుందని బాధితులు పోలీసులకు వివరించడం జరిగింది. పోలీసులు నిజానిజాలు తెలుసుకొని తగిన న్యాయం చేయవలసిందిగా బాధితులు కోరుతున్నారు. ఈ ఐపీ పెట్టే వాళ్ల వల్ల చాలా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి చిన్నాభిన్నం అయిపోతున్నారు ప్రజాప్రతినిధులు పోలీస్ అధికారులు తగు విచారణ చేసి బాధితులకు న్యాయం చేయవలసిందిగా కోరుచున్నారు ఈ సమావేశంలో ఏలూరి ప్రసాద్, కండె హనుమంతరావు, కూరపాటి శ్రీనివాస గుప్తా,కొత్తూరు సురేషు పెనుగొండ ప్రతాపు పెనుగొండ ప్రభాకర్, సీతారామయ్య, చీరాల నారాయణ, ఇక్కుర్తి నాగమల్లేశ్వరరావు తదితరులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# పశు సంచార వైద్య సేవల విభాగంలో పని చేసిన డ్రైవర్లను, వైద్య సిబ్బందిని కొనసాగించాలి

**- పోరాటాలకు అండగా సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్**

**నరసరావుపేట, మేజర్ న్యూస్:**

గత ప్రభుత్వం 2022 మొబైల్ అంబులేటరీ వెటర్నరీ క్లినిక్స్ ప్రాజెక్టు కింద రూ 240.69 కోట్ల నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గానికి రెండు చొప్పున 340 సంచార పశువైద్య ఆరోగ్య సేవా రథాలను ప్రవేశ పెట్టిన సంచార పశు వైద్య ఆరోగ్యసేవా రథాలు జీవికె ఈఎంఆర్ఐ సంస్థ నుండి భవ్య కు బదలాయిస్తున్న నేపథ్యంలో పథకం ఆరంభంలో నియమించిన సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో గురువారం 1962 అంబులెన్స్ డ్రైవర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేక




రుల సమావేశంలో ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఫేజ్-1, ఫేజ్-2 లలో ఇప్పటి వరకు పని చేసిన డ్రైవర్లను, వైద్యులను, సిబ్బందిని కొనసాగించాలన్నారు. ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉన్న ఏజెన్సీ లకు ఇచ్చుకోవడంలో తమకేటువంటి అభ్యంతరం లేదని కానీ ప్రస్తుతం ఉన్న సిబ్బందిని తొలగించి కొత్తవారిని నియమించే ఆలోచన విరమించుకోవాలన్నారు. పథకం లక్ష్యం మేరకు విశేషంగా పని చేసిన సిబ్బందిని ఒక సంస్థ నుండి మరో సంస్థకు మార్చే క్రమంలో సిబ్బందిని తొలగించడం ఏ మాత్రం తగదన్నారు. ఫేజ్-1 ఫిబ్రవరి 15 తో ముగియగా ఫేజ్-2 ఈ నెల 5 తో ముగియనున్న నేపథ్యంలో సిబ్బందిలో ఆందోళన నెలకొందన్నారు. ఫేజ్-1 లో పని చేసిన డ్రైవర్లు, వైద్య సిబ్బంది 2 నెలల నుండి పని లేక వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నెల 15 నుండి భవ్య ఏజెన్సీ ద్వారా పథకం సేవలు కొనసాగుతాయని ప్రభుత్వం ప్రకటిస్తూనే 165 వాహనాలను సంచార వైద్య సేవలకు, మిగిలిన 175 వాహనాలను 104 తరహాలో రోజుకో గ్రామంలో వైద్యశిబిరాలు నిర్వహించేలా మార్పు చేశారని సిబ్బంది కొనసాగింపు విషయంలో స్పందించకపోవడం తగదన్నారు. ఇప్పటి వరకు పని చేసిన సిబ్బందిని కొనసాగించడం ద్వారా పశువులకు వైద్య సేవలు సమర్థవంతంగా అందడంతో పాటు ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో డ్రైవర్లు బి గోవింద్ నాయక్, రమణ బాబు, షేక్ షరీఫ్, పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లాలమ్మ చెరువులోని నీటిని అక్రమంగా బయటకు తరలించడానికి నిలిపివేయాలి

పెదకాకాని మేజర్ న్యూస్ :-



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పల్లాలమ్మ చెరువు లోని నీటిని అక్రమంగా బయటకు తరలించడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పెదకాకాని మండల తహసీల్దార్ ని, మండల ప్రజాపరిషత్ డెవలప్మెంట్ కార్యాలయంలో, పెదకాకాని పంచాయతీ కార్యదర్శి గార్లకు వినతిపత్రం సమర్పించడం జరిగినది. గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాద్ని పల్లాలమ్మ చెరువు నీటి గురించి తెలియపరచగా, మా నుంచి నీటిని వెళ్ళగట్టుటకు ఎలాంటి అనుమతి లేదని, దానిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ(బుజ్జి) మాట్లాడుతూ పెదకాకాని పల్లాలమ్మ చెరువు లోని నీళ్లను పెద్ద పెద్ద మోటార్ల ద్వారా బయటకు పంపుటను నిలుపుదల చేయుట గురించి, అధికారులను వివరణ కోరగా, మా కార్యాలయాల నుండి చెరువులోని నీరు బయట పెట్టుటకు అనుమతి ఎవరికి ఇవ్వలేదని తెలియజేయడం జరిగింది అన్నారు. ఈ సమస్యపై పై అధికారులతో చర్చించి చెరువులోని నీళ్లను బయటకు పంపకుండా నిలువరిస్తామని హామీ ఇచ్చారన్నారు. పల్లాలమ్మ చెరువులోని నీళ్లను చేపల పాటదారుని వివరం కోరగా, మేము అధికారులు వద్ద అనుమతి తీసుకుని, నీటిని బయటికి పంపించడంతోపాటు, చెరువును శుభ్రం చేస్తామని చెబుతూ, మేము అన్ని విధాల ప్రభుత్వ అధికారుల వద్ద అనుమతి తీసుకుని, ఈ చెరువులోని నీరుని బయటకు పంపించి పూడిక తీసి శుభ్రం చేస్తున్నామని బుకాయిస్తున్నారని తెలియజేశారు. ఈ వేసవికాలంలో చెరువులో నీరు లేకపోయినట్లయితే, గ్రామంలోని భూగర్భ జలాలు ఇంకిపోవుట వలన బావులలోను, బోరులలోను గ్రామ అవసరాలకు నీరు చాలక , గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనవలసి రావడంతో పాటు, పశువులకు, పక్షులకు దాహార్తి తీర్చుకునే అవకాశం ఉండదన్నారు. గతంలో ఒకసారి చెరువులో నీళ్లు లేకపోవుట వలన ప్రజలందరూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకోగా, వారు సంబంధిత అధికారులతో మాట్లాడి, గుంటూరు ఛానల్ కాలువ నుండి కొన్ని లక్షల రూపాయలు హెచ్చించి, చెరువు లో నీరు నింపటం జరిగిందన్నారు. కనుక ప్రజాధనమును వృధా చేయకుండా కాపాడటంతో పాటు, ఈ వేసవిని దృష్టిలో పెట్టుకొని, చెరువులోని నీటిని వృధాగా బయటకు పంపించకుండా అడ్డుకొని, ఈ వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి నివారణ చేయవలసినదిగా ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కేతినేని అగస్టీన్, రామిశెట్టి శ్రీనివాసరావు, బొట్టు శ్రీనివాసరావు, రెంటాల మోజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి లేకుండా పిల్లలను అధికంగా కనమని ప్రోత్సహించడం సహేతుకం కాదు

**- డా. పి.వి. రమేష్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి**

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

సమాజం లో అన్ని రంగాలలో అభివృద్ధి జరగకుండా నిరాక్షరాస్యత, పేదరికం, నిరుద్యోగం, అధికంగా ఉన్న పరిస్థితులలో మరింత మంది పిల్లలను కనమని ప్రోత్సహించడం సహేతుకం కాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లో పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా।। పి.వి. రమేష్ పేర్కొన్నారు. ఈనెల మూడవ తేదీన జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో గుంటూరులోని జన చైతన్య వేదిక సమావేశ మందిరంలో అధిక జనాభా వరమా? భారమా? అనే అంశంపై జరిగిన చర్చా గోష్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ పి. వి.రమేష్ ప్రసంగించారు. ప్రపంచంలో 2000 సంవత్సరాల క్రితం 20 కోట్ల జనాభా ఉంటే నేడు 823 కోట్లకు చేరిందని, 2058 నాటికి 1000 కోట్లకు చేరుతుందని తెలిపారు. పారిశ్రామిక విప్లవం, విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు రావడం వలన మరణాల రేట్లు గణనీయంగా తగ్గుతూ జనాభా పెరుగు దలకు తోడ్పడిందన్నారు.

ప్రపంచ భూభాగంలో 2.4 శాతం భూభాగం మాత్రమే కలిగి ఉన్న భారతదేశం ప్రపంచ జనాభాలో 18శాతం జనాభాతో ప్రపంచంలో అగ్ర భాగాన ఉందన్నారు. శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గిందని సగటు జీవిత కాలం 1951 లో 36 సంవత్సరాలు ఉండగా నేడు 73 సంవత్సరాలుకు పెరిగిందన్నారు. స్త్రీల సంతోనోత్పత్తి 1951 లో ఆరు ఉండగా నేడు రెండుకు తగ్గిపోయిందని వివరించారు. పేదరికం, నిరక్షరాస్యత అధికంగా ఉన్న ప్రాంతాలలో కుల, మతాలకు అతీతంగా జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా ఉంటుందని, అభివృద్ధి చెందిన ప్రాంతాలలో జనాభా పెరుగుదల రేటు తక్కువగా ఉందన్నారు. బీహార్ , మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ లలో నేటికీ జనాభా పెరుగుదల రేటు 2.5 శాతంగా ఉండగా దక్షిణాది రాష్ట్రాలలో ఒక శాతం లోపుగానే ఉందన్నారు. జపాన్, దక్షిణ కొరియా, ఫిన్ ల్యాండ్, చైనా లాంటి దేశాలలో జనాభా పెరుగుదలకు ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తునా జనాభా




పెరుగుదలలో పెద్దగా మార్పు లేకపోవడం గుర్తించాలన్నారు. 147 కోట్ల జనాభాతో ప్రపంచంలో అగ్ర భాగాన ఉన్న ఇండియాలో మరింతమంది పిల్లలను కనమని రాజకీయ నాయకులు పిలుపునివ్వడం సరైనది కాద న్నారు. చర్చ గోష్టికి అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచంలో భారతదేశం ఆకలి సూచికలో 105వ స్థానం, ఆనందసూచికలో 118 వ స్థానం, మానవ వనరుల అభివృద్ధి సూచికలో 134వ స్థానం, తలసరి ఆదాయ సూచికలో 126వ స్థానంలో ఉంటున్న నేటి పరిస్థితులలో అధికంగా పిల్లలను కనమని చెబుతూ జనాభాను పెంచితే అత్యధిక సమస్యలను ఎదుర్కొంటామన్నారు. కేవలం 2900 డాలర్ల తలసరి ఆదాయం మాత్రమే ఉన్న ఇండియాలో జనాభా నియంత్రణ అవసరం అన్నారు. నేడు ఇండియాలో ఏడాదికి కోటి 40 లక్షలు జనాభా పెరుగుతున్నారని ప్రపంచంలో దాదాపు 120 దేశాలలో జనాభా ఒక్కొక్క దేశంలో కోటి నలభై లక్షల లోపే జనాభా కలిగి ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్లో నిరాక్షరాస్యత, నిరుద్యోగం, పేదరికం, అసమానతలు నివారించిన తర్వాతనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికంగా పిల్లలను కనమని కోరాలన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జనాభా పెరుగుదలను గూర్చి ఆలోచించడం మాని ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి, ఉపాధి కల్పన, నైపుణ్యాల అభివృద్ధి, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉత్పాదకత పెంపుదల కోసం కృషి చేయాలన్నారు.

దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ అతి తక్కువ తలసరి ఆదాయంతో, అతి తక్కువ పట్టణ జనాభాతో ఉందని, నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయాలని, 90 వేల కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు రూపకల్పనకు స్వస్తి పలకాలన్నారు. ప్రముఖ ఆర్థిక వేత్త ప్రొఫెసర్ డి.ఏ.ఆర్. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు ముస్లింలను బూచిగా చూపి హిందు జనాభా పెరగాలని అంటున్నారని స్టాలిన్ లాంటి వారు డీలిమిటేషన్ దృష్ట్యా పెళ్లయిన జంటలను త్వరగా బిడ్డలను కనాలని పిలుపునిస్తున్నారని, చంద్రబాబు లాంటి వారు అబివృద్ధి చెంది కొద్ది జనాభాతో ఉన్న జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ లాంటి దేశాలలో ఉన్న పరిస్థితులతో పోల్చుకుని ఇండియాలో అధికంగా పిల్లలను కనాలని కోరడం మంచిది కాదన్నారు. ప్రముఖ వైద్యులు సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న డా।।ఆలా వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించాలని కోరారు. అత్యున్నత విద్య, వైద్య సదుపాయాలను కల్పించవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, ఏపీ గెజిటెడ్ ఆఫీసర్స్ పూర్వ అధ్యక్షులు ఏ .వి .పటేల్, సెయింట్ లారెల్స్ స్కూల్ డైరెక్టర్ మేకల రవీంద్రబాబు, నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి, రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి, దళిత ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.

# అర్బన్ ఎస్పీ పరిశీలన



**మంగళగిరి మేజర్ న్యూస్:**
దాదాపుగా దశాబ్దాల కాలం నాటి పేద ప్రజల కళ నెరవేర్చనున్న మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ తలపెట్టిన బృహత్తరమైన కార్యక్రమానికి డాన్ బాస్కో స్కూల్ పక్కన ఉన్న ప్రాంగణం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గురువారం పరిశీలించారు.

శుక్రవారం ఉదయం పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో పేద ప్రజలకు పట్టాలు స్వయంగా అందజేయనున్న మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా రోజుకి దాదాపుగా 2000 మంది కార్యక్రమానికి హాజరవుతున్నారని దానిలో భాగంగా పార్కింగ్, ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రత ఏర్పాటులను పటిష్టంగా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాటులను చేస్తున్నట్ల పోలీస్ అధికారులు తెలిపారు. దానిలో భాగంగానే నేడు ఎస్పీ పర్యటన జరిగిందని స్థానిక పోలీస్ అధికారులు తెలియజేశారు. వాహనాలను దారి మళ్లింపు లేకుండా ట్రాఫిక్ ను నియంత్రించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పరిశీలించిన వారిలో మంగళగిరి గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్, టిడిపి కిష్ణాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఆవల రవి కిరణ్ ఉన్నారు.

## ఏ.పి.ఎస్.ఆర్టీ.సి. డిపో నందు నూతన బస్సును ప్రారంభించిన శాసనసభ్యులు యరపతినేని

**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:**
గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని, పిడుగురాళ్ల ఏ.పీ. ఎస్.ఆర్టీసీ డిపో నందు "పిడుగురాళ్ల నుండి విజయవాడ" సర్వీస్ నూతన ఎక్స్ప్రెస్ బస్సును గురువారం గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాస రావు రిబ్బన్ కట్ చేసి పచ్చ జెండా ఊపి ప్రారంభించటం జరిగింది. అనంతరం "పిడుగురాళ్ల నుండి పిన్నెల్లి" పల్లె వెలుగు సర్వీసును పునః ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన బస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . అనంతరం డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు మేనేజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్, ఆర్టీసీ యూనియన్ నాయకులు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్స్‌తో ప్రయోజనం : ఎంఈఓ

**రెంటచింతల, మేజర్ న్యూస్ :-**
మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న 10 ప్రాథమిక పాఠశాలలను మోడల్ స్కూల్ గా రూపాంతరం చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని ఎంఈఓ 2 శివ నాగేశ్వరరావు చెప్పారు.

బుధవారం తుమ్మురుకోటలో ఎస్సీ కాలనీలో పాఠశా లను తనిఖీ చేసి స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు 60 మంది బాల బాలికలు తప్పనిసరిగా ఉండాలన్నారు ఎంఈఓ వెంట హెచ్ఎం శ్రీదేవి లక్ష్మీప్రసన్న ,కమిటీ సభ్యులు ఉన్నారు.

## చలివేంద్రం, టాక్సీ స్టాండ్ ను ప్రారంభించిన శాసనసభ్యులు యరపతినేని

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల పట్టణ ది లైట్ మోటార్స్ వర్కర్స్ అండ్ ఓనర్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం, ట్యాక్సీ స్టాండ్ ను ప్రారంభించిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముందుగా లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్ సభ్యులు, శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు కి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ట్రావెల్ సైద అధ్యక్షతన వహించగా ట్రావెల్స్ సైదా, నకరికంటి శివ, మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాలుగా అసోసియేషన్ వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్య రోడ్డుకు ఇరువైపులా వెహికల్స్ ఏర్పాటు చేసుకోవడానికి, పెద్ద సమస్యగా ఉందని, గురజాల శాసనసభ్యులకు తెలియజేయగా వెంటనే మార్కెట్ యార్డ్ వద్ద స్థలం ఇచ్చినందుకు అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ యూనియన్ వారికి పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తూ వారి కుటుంబ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అన్నారు. అలాగే పిడుగురాళ్ల పట్టణంలోని ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ కార్యక్రమాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం ఆర్గనైజర్ నేలటూరి బాలరాజు, ప్రెసిడెంట్ ప్రత్తిపాటి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ తాళ్ల పోగు శ్యాము,




ట్రెజరర్ బాల్ సైదా, సెక్రెటరీ బెల్లంకొండ అశోక్ కుమార్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు పొట్టి పోగు రజిని కుమార్, కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీను, డాక్టర్ ఉన్నం నాగ మల్లికార్జున్ రావు, వద్దవల్లి సర్వేశ్వరరావు, కనిగిరి శ్రీనివాసరావు, పిల్లి చెన్నారావు, షేక్ బాబావలి తురాక వీరస్వామి, బడి గుంచాల, గండికోట వెంకటేశ్వర్లు, వద్దవల్లి సాంబశివరావు, ఉన్నం ఆంజనేయులు, కామిశెట్టి రమేష్,నేలటూరి బాలరాజు,పాల్గొన్నారు.

# చట్టాలను ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్

- రెడ్ బుక్ పేరు వినగానే ఒకరికి గుండెపోటు...
- మరొకరికి బాత్రూమ్ లో పడి చేయి విరిగింది!
- వారి మాదిరిగా ప్రతిపక్షనేత ఇళ్లకు తాళ్లు కట్టడం లేదు... స్వేచ్ఛగా తిరగనిస్తున్నాం.
- పాస్టర్ ప్రవీణ్ మృతి విషయంలో పారదర్శకంగా దర్యాప్తుసొంత తల్లి, చెల్లికి న్యాయం చేయని వాడు, ప్రజలను కలవని వాడు మాకు చెబుతాడా?
- ఉండవల్లి విలేకరుల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**
రెడ్‌బుక్ పేరు చెప్పగానే వైసిపి నాయకులు బెంబేలెత్తుతున్నారు, ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరు బాత్రూమ్ లో పడి చేయి విరిగింది. చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలచేసింది. మేము అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాం. మేము ప్రతిపక్షనేత ఇంటిగేటుకు తాళ్లు కట్టలేదు, తప్పుడు కేసులు బనాయించడం లేదు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కంటే ఎక్కువగా జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చాం. ఆయన స్వేచ్ఛగా ప్రజల్లోకి వెళ్లే అవకాశం కల్పిస్తున్నాం. వారు తప్పుడు ప్రచారం చేస్తే ఎలా తిప్పికొట్టాలో మాకు తెలుసు.

**తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే రెడ్ బుక్ పేరు చెప్పా**

కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35వేలమంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాటమేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సిబిజి ప్లాంటు ఏర్పాటుచేశాం. అక్కడ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరువు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి



ప్రాజెక్టులు తెస్తుంటే వైసిపి వారికి కడుపుమంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్ లోకి ఎక్కిస్తానని చెప్పా.

**జగన్‌కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు**

సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్ళిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్ కు లేదు. ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కడుంది? ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అయిదేళ్ల ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటిదారి కోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదు.

**విజనరీ - ప్రిజనరీకి ఎంతో తేడా ఉంది**

విజనరీ లీడర్‌కు - ప్రిజనరీకి ఎంతో తేడా ఉంది. ప్రపంచంలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా మనబిడ్డలను సిద్ధం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. 1994లో చంద్రబాబు తొలిసారి సిఎం అయిన పుడు కొందరు ప్రత్యర్థులు కంప్యూటర్లు అన్నం పెడతాయా అంటూ అవహేళన చేశారు. ఇప్పుడు హైదరాబాద్ లో ఐటి ఎన్నిలక్షలమంది యువత ఉద్యోగాలు చేస్తున్నారో కళ్లముందు కన్పిస్తోంది. చంద్రబాబునాయుడు ఎంతో ముందుచూపుతో ఆలోచించి ఐటి టవర్, ఐఎస్ బి, జీనోమ్ వ్యాలీ, అవుటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్పోర్ట్ వంటివాటిని అభివృద్ధి చేశారు. ఫలితంగా ఈరోజు హైదరాబాద్ అంతర్జాతీయస్థాయి నగరంగా తయారైంది. విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అదేస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. నిరుపేదలను పేదరికం నుంచి శాశ్వతంగా బయటకు తేవాలన్న లక్ష్యంతో పి4 విధానానికి రూపకల్పన చేసి, ఇటీవల ప్రారంభించారు.

**రైతులకు న్యాయం చేసే బాధ్యత మాది**

రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. వరికి సంబంధించి గత ప్రభుత్వ బకాయిలను చెల్లించడమేగాక కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్న ధాన్యానికి ఎప్పటికప్పుడే డబ్బు రైతుల ఖాతాల్లో జమచేస్తున్నాం. తక్కువ ధర పలికే కొన్నిరకాల మిర్చి కనీస మద్దతుధర రూ.11,500 అందజేస్తున్నాం. పసుపు ధరలకు సంబంధించి నేను దృష్టిసారించా.

గిట్టుబాటు ధరలపై అచ్చంనాయుడు, నాదెండ్ల మనోహర్ లతో కూడిన కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. రైతు నష్టపోకుండా చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిది. కొన్నిరకాల పంటల ఎక్కువగా వచ్చినపుడు మార్కెట్ ఇంటర్వెన్షన్‌తో ధరలను స్థిరీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.



## కెఎల్ యులో రక్తదాన శిబిరం

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తం అవసరమని అందుకు స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా చూడాలని, ఈ చిన్న సాయం ఎంతో మంది ప్రాణాలను కాపాడంతోపాటు మానవ త్వానికి, పరోపకారానికి గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని, రక్తదానం చేద్దాం మరియు ప్రోత్సహిద్దామని కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ విద్యార్థులకు సూచిం చారు. గురువారం కెఎల్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ మరియు వైఆర్ సీ, జేసీఐ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 18-60 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, 50కిలోల బరువు ఉన్న ఆరోగ్యవంతులు ఎవరైనా 3 నెలలకొకసారి రక్తదానం చేయవచ్చునని, రక్తదానం చేయటం వలన శరీరం బలహీనపడటం, నీరశించి పనులు చేసుకోలేకపోవటం వంటి అపోహలను తొలగించు కోవాలని, డీన్ స్టూడెంట్ అఫైర్స్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్ శిబిరానికి వచ్చిన రక్తదాతలకు అవగాహన కల్పించారు. జీజీహెచ్ విజయవాడ, రెడ్ క్రాస్ గుంటూరు బ్లడ్ బ్యాంక్ వారికి రక్తదానం చేసినట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, వైఆర్ సీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.సుప్రియ తెలిపారు. శిబిరానికి సమన్వయకర్తగా వ్యవహరించిన పి.సురేష్, రక్తదాతలను వర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ ఇంచార్జి డాక్టర్ ఆర్.సుప్రియ, జేసీఐ జోన్ డైరెక్టర్ రవీంద్రారెడ్డి తదితరులు అభినందించి సర్టిఫికెట్లు అందచేశారు.

## మతిస్థిమితం సరిగ్గా లేక తల్లిని చంపిన కొడుకు





**బొల్లాపల్లి మేజర్ న్యూస్**

బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో నివాసం ఉంటున్న గజ్జ సోమమ్మ అనే మహిళ అనుమానాస్పదంగా మృతి చెంది ఉండటం గమనించి ఇరుగుపొరుగు వాళ్ళు పోలీసులకు సమాచారం ఇవ్వగా రంగంలోకి దిగిన బొల్లాపల్లి సీఐ ప్రభాకర్ ఎస్ఐ బాలకృష్ణ సంఘటనా స్థలానికి వచ్చి విచారించగా మతిస్థిమితం లేక తన కొడుకే ఆమెను చంపాడని అనుమానంతో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసి పూర్తి వివరాలు తెలియ చేస్తామని తెలిపారు

## మద్రాస్ ప్రీమియం కాఫీని ప్రారంభించిన యరపతినేని



పిడుగురాళ్ల మేజర్ న్యూస్: గురజాల నియోజకవర్గం, పిడుగు రాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామం, మెడికల్ కాలేజీ ఎదురు నూత నంగా ఏర్పాటు చేసిన "మద్రాస్ ప్రీమియం కాఫీ" ని గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వినుకొండలో కొత్త ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**

కూటమి ప్రభుత్వం వచ్చింది మొదలు రాష్ట్రంలో ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేస్తూ వస్తున్నామన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. చేరువ చేయడమే కాదు విద్యుత్ వాహనాల వైపు సంస్థను నడిపించడం ద్వారా భవిష్యత్‌లో ప్రజలపై ఛార్జీల భారం, కాలుష్యం సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. వినుకొండ ఆర్టీసీ డిపో పరిధిలో 2కొత్త బస్సులను గురువారం ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జెండా ఊపి ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో వినుకొండ-విజయవాడ ఎక్స్ ప్రెస్ సర్వీసులు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చారు.. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాల దృక్పథంతో గ్రామీణ ప్రాంతాలకు కూడా ఆర్టీసీ సేవలను విస్తరిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో ఇదే వినుకొండ డిపోలో 20కి పైగా డీలక్స్, లగ్జరీ, సూపర్ లగ్జరీ, ఇంద్రా బస్సులు ప్రవేశపెట్టాని, కూటమి





ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా 1489 కొత్త బస్సులు ప్రారంభమైనట్లు తెలిపారు. త్వరలో మరో 1400 బస్సులు రానున్నాయన్నారు. ఈ సందర్భంగానే ఆర్టీసీపై జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారు చీఫ్ విప్ జీవీ. వాళ్లు 4సార్లు పెంచి ప్రజలపై భారం మోపినా, సామాన్యులకు ఎలాంటి సౌకర్యం కల్పించలేదని, కార్మికుల్ని ఆదుకోలేదు, డిపోలను మెరుగుపరచలేదన్నారు. పైగా ఆస్తులను అమ్మేందుకు సిద్ధమయ్యారని , ప్రజలు ఓడించకపోయి ఉంటే మొత్తం తాకట్టుల్లో పెట్టేసేవారన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో పల్లె వెలుగు బస్సులు పెంచడం, విద్యార్థులకు సమయానుగుణ సర్వీసులు అందించడం, డీజిల్ ఖర్చు తగ్గించేందుకు విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడం వంటి చర్యలు చేపట్టిందని ఆయన వివరించారు. వినుకొండలో కొత్త డిపో నిర్మాణానికి రూ.17 కోట్లు అవసరమని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఆర్టీసీ ఎండీ సమక్షంలో అందుకు సంబంధించిన ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం సిద్ధమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు,మధు,నాగేశ్వరరావు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**నిధులు మంజూరు చేయడం పట్ల**

## ఉద్యోగుల సంఘం హర్షం



**తెనాలి(కొల్లిపర), మేజర్ న్యూస్**

ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను రాష్ట్ర ముఖ్య మంత్రి చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దుగ్గిరాల యూనిట్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం కొల్లిపర తహశీల్దార్ కార్యాలయంలో యూనిట్ అధ్యక్షులు అందే బాలచంద్రమౌళి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఈ నెలలో రూ. 6,200 కోట్ల బకాయిలను వారి ఖాతాలో జమ చేసినందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జనవరి నెలలోనూ రూ. 11 వందల కోట్లను ఉద్యోగుల ఖాతాలో జమ చేసి ఉద్యోగుల పక్షపాతిగా నిలిచారన్నారు. రావల సిన డిఏలను, సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్, ఐఆర్, పిఆర్సీ లనుకూటమి ప్రభుత్వం త్వరలో అందిస్తారనే ఆశాభావం నాయకులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల తహసీల్దార్ గుమ్మడి సిద్ధార్థ పాల్గొ న్నారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె.వంశీకృష్ణ, ఏపీజీఈఏ ట్రెజరర్ తెప్పారెడ్డి మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుంటూరు పూర్ణ ప్రసాద్, ఎం.ఆదిలక్ష్మి, క్రియాశీలక సభ్యులు సంగెపు శ్రీనివాసరావు, పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి,ఎల్ వివి ప్రసాద్, మహమ్మద్ ఖాజా మొహిద్దిన్, ఈ.సురేంద్రరెడ్డి, బి.శ్రీనివాసమూర్తి ఉన్నారు.

**కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి**



**వినుకొండ, మేటర్ న్యూస్**

వినుకొండ పట్టణంలోని రైలు పేటలో నివాసం ఉంటున్న గుంట కల నాగేశ్వరరావు పరామర్శి ంచిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఇటీవల ప్రమాదానికి గురైన నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ధైర్యం చెప్పారు.వారితోపాటు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం, ఆర్టీసీ పునరుజ్జీవమే కూటమి ప్రభుత్వం లక్ష్యం : జీవీ

**వినుకొండలో కార్మిక పరిషత్ కార్యాలయం ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ**

**వినుకొండ మేజర్ న్యూస్**

రాష్ట్రంలో ఆర్టీసీకి పునరుజ్జీవం, ఆ సంస్థ కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నా రు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఆర్టీసీని లాభాల బాటలో నడిపించడం, ప్రయాణీకులకు సౌకర్యాలు పెంచడం, గ్రామీణ ప్రజలకు సేవలు విస్తరించడమే లక్ష్యంగా అనేక చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటన్నారని అన్నారు. వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ వద్ద కార్మిక పరిషత్ నూతన కార్యాలయాన్ని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. వైకాపా ఐదేళ్ల పాలనలో ఆర్టీసీకి, కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి, ఆస్తులు దోచుకునే కుట్రలు చేశారని. జీతాలు పెంచకుండా సంస్థను నాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కార్మికులకు కొత్తబలం, గళం వచ్చేలా కార్మిక పరిషత్ బలోపేతమవుతోంద ని అన్నారు. కార్మిక సంఘాలతో కలిసి భవిష్యత్ విజయాల కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. సంస్థ బాగుంటే కార్మికులు బాగుంటారని ఆ విషయం అందరు దృష్టిలో పెట్టుకోవాల ని సూచించారు. అనేక సంవత్సరాల తర్వాత వినుకొండలో కార్మిక పరిషత్ కార్యాలయం ఏర్పాటు కావడం మంచి విషయమని, కార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శేషగిరి రావు, కార్యదర్శి వై శ్రీనివాస్‌లకు జీవీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, బీజేపీ నాయకులు లెనిన్, పి సైదారావు, కార్మిక పరిషత్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో 15 శాతం వృద్ధి రేటు సాధించటమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

నరసరావుపేట మేజర్ న్యూస్:

2025-26 ఆర్థిక సంవత్సరంలో 15 శాతం వృద్ధి లక్ష్యంగా జిల్లాలో కార్యక్రమాలు చేపట్టనున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. ప్రధానంగా ఉద్యాన పంటలు, పశు పోషణ, పర్యాటక రంగాలలో అభివృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంపై దృష్టి సారిస్తామన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అభివృద్ధి, ఉపాధి హామీ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉద్యాన రంగంలో పుష్కలమైన అవకాశాలున్నాయన్నారు. పండ్లు, కూరగాయలు, పూల తోటల విస్తీర్ణం పెరిగితే రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. జిల్లాలో డిసెంబర్-మార్చి కాలంలో షేడ్ నెట్లు నిరుపయోగంగా మారుతున్నాయని, ఆ సమయంలో సైతం మొక్కల పెంపకం చేపడితే అదనపు ఆదాయం సృష్టించొచ్చన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం విస్తీర్ణం 20,000 హెక్టార్లకు పెంచడం లక్ష్యంగా నిర్దేశించామన్నారు. సన్నకారు రైతులకు ప్రకృతి వ్యవసాయం అనుకూలంగా ఉంటుందని, సంవత్సరమంతా ప్రతి నెలా కొంత ఆదాయాన్నిస్తుందన్నారు. పశువుల పెంపకం, పాల ఉత్పత్తి, మాంసం ఉత్పత్తిలో వృద్ధి సాధించేందుకు అవకాశాలు పరిశీలిస్తున్నామన్నారు. జిల్లాలో చేపల పెంపకాన్ని ప్రోత్సహించనున్నామన్నారు. ఇప్పటికే పాడిరంగంలో ఉన్న స్వయం ఉపాధి సంఘాల మహిళలకు అదనపు పశువుల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. కోళ్ల ఫారాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, జిల్లాలో నిలిచిపోయిన కోళ్ల ఫారాలు తిరిగి ప్రారంభించేందుకు సహకారం అందిస్తామన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి త్వరలోనే టెండర్లు పిలవనున్నామన్నారు. కలెక్టర్ కార్యాలయ భవనం, ఉద్యోగులకు వసతి అంశాలకు తొందర్లోనే పరిష్కారం దక్కనుందన్నారు. రాజీవ్ గృహ కల్ప నిర్మాణాలు ఉద్యోగుల వసతికి వినియోగించే అంశం పరిశీలనలో ఉందన్నారు. బర్డ్ ఫ్లూ విషయంలో ఆందోళన వద్దుజిల్లాలో నమోదైన బర్డ్ ఫ్లూ విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బర్డ్ ఫ్లూ కేసు నమోదైన ప్రాంతంలో అధికారులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి లేదని, ప్రజలు అప్రమత్తతలో భాగంగా పూర్తిగా ఉడికించిన చికెన్ తినడం వంటి వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో పంచ ప్రాధాన్యతా కార్యక్రమాలు వేసవిలో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పథకంలో పంచ ప్రాధాన్యతా కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. వేసవిలో పశువులకు ఇబ్బంది కలగకుండా జిల్లాలో 343 నీటి తొట్లు



నిర్మిస్తామన్నారు. 10 నుంచి 15 రోజుల్లో తొట్ల నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. జిల్లాలో అన్ని చెరువులలో కనీస అవసరాలకు తగ్గట్టు నీరు నింపడం, కాల్వల పూడిక తీత పనులు చేపడతామన్నారు. ప్రస్తుతం 7 చెరువుల్లో 25-50 శాతం, 32 చెరువుల్లో 50-75 శాతం నీటి లభ్యత ఉందన్నారు. 6253 కి.మీ మేర కాల్వల్లో పూడిక తీత పనులు చేపడతామన్నారు. జిల్లాలో ఇప్పటికే గ్రౌండింగ్ అయిన 1100 ఫారం పాండ్లను జూన్ 8 నాటికి పూర్తి చేస్తామన్నారు. మొత్తం 6500 ఫారం పాండ్ల నిర్మాణం లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. ఉపాధి కూలీల వేతనం రూ.300కి తగ్గకుండా అందేలా పనులు, పని వేళలు కేటాయించనున్నామన్నారు. మొత్తం 54.55 లక్షల పని దినాలు ఉపాధి కల్పించడం లక్ష్యమన్నారు. వంద రోజులు పూర్తి అయిందన్న భ్రమతో కొందరు ఉపాధి హామీ లబ్ధిదారులు పని కోరడం లేదని.. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయినందున మళ్లీ వంద రోజుల కోటా ప్రారంభమైందని తెలిపారు.

### ఎండలతో జాగ్రత్త

జిల్లా ప్రజలు ఎండాకాలం జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఒంటి పూట బడులు, రాబోయే రోజుల్లో పాఠశాలల సెలవుల కారణంగా పిల్లలు ఈత పేరుతో ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా తల్లిదండ్రులు కనిపెట్టుకోవాలన్నారు. జిల్లాలో తాగు నీటి సమస్యకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల సౌకర్యార్థం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మినరల్ వాటర్ అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్వో మురళి, డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

## - ఎమ్మెల్యే జూలకంటి



- కస్తూర్బాగాంధీ స్కూల్లో ఎమ్మెల్యే తనిఖీలు!
- వసతి, విద్య, ఆహార నాణ్యతపై విద్యార్థులతో నేరుగా చర్చ.
- నాణ్యతలో రాజీ వద్దని ప్రధానోపాధ్యాయులకు సూచన.
- మళ్లీ వస్తా.. అన్ని మారాలి...అని చెప్పిన ఎమ్మెల్యే జూలకంటి.

వెల్దుర్తి, మేజర్ న్యూస్ :

వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన వంటశాలలో ఉన్న సరుకులు,కూరగాయలను పరిశీలించారు. అదేవిధంగా తరగతి గదులను సందర్శించారు. వసతి, ఆహార పదార్థాల నాణ్యత, అందుతున్న విద్యాబోధన.. వంటి విషయాలను నేరుగా విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థినిలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. తదుపరి పాఠశాలలో చేయవల్సిన కొన్ని మార్పులను గుర్తించి, మళ్లీ వచ్చేసరికి చెప్పిన మార్పులు సరిచేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు గంగా భవాని బాయికి ఎమ్మెల్యే సూచించారు. పాఠశాలలో ఇంకా ఏమైనా మౌళిక వసతులు, సౌకర్యాలు వంటివి ఏ అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అదనపు తరగతి గదులు అవసరమని గంగా భవాని బాయి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి వినతి పత్రం అందించారు. సాధ్యమైనంత త్వరగా నిధులు కేటాయించి, నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

# అధికారులకు సత్కారం

తాడికొండ మేజర్ న్యూస్:

మండల కేంద్రంలోని తాసిల్దార్ పట్టణ సీఐలను బిజెపి అధ్యక్షులు బండ్ల అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరిం చారు. కార్యదర్శి గూడూరి ప్రతాప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఉపాధ్యక్షులు చిగురుపాటి రవీంద్ర, సభ్యులు అంబటి శివయ్య, మంచి కలపుడు గంగాధర్, గోపి, అప్పారావు, కృపారావు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు త్రినాథ్ లు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ పార్టీ బలపటానికి కృషి చేసేందుకు సాయి శక్తుల ప్రయత్నిస్తామని కమిటీ సభ్యులను కలుపుకొని పోతూ నియోజకవర్గంలో బిజెపి బలపడేందుకు అన్ని శాఖలను కలుపుకొని పోతూ ముందుకు సాగుతామని తెలిపారు.



# ఓటర్ల జాబితా సవరణలు

నరసరావుపేట మేజర్ న్యూస్:

జిల్లాలో జనవరి-6, 2025 నుండి 03.04.2025 నాటికి ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా అన్ని రకాల ఫారాల క్లైములు 2995 ఉన్నాయని, అందులో నూతన ఓటర్లు- 296, తొలగింపులు -2280 మరియు మార్పులకు సంబంధించి 416 లు గా ఉన్నాయని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ శ్రీ.పి.అరుణ్ బాబు తెలిపారి. గురువారం వోటర్ల జాబితా స్వచ్చీకరణలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం చేపడుతున్న పలు విధానాలను ఎప్పటికప్పుడు తెలియచేసే విధముగా ప్రతి నేలా సమావేశం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. అదే విధముగా ఎన్నికల ముందు, ఎన్నికల అప్పుడు, ఎన్నికల తరువాత జరిగిన సంఘటనలపై ప్రతి నెలా నివేదిక అందించాలన్నారు. ఓటర్లుగా నమోదు ప్రక్రియ నిరంతర ప్రక్రియ అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించే మార్గ దర్శకాలను ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు ప్రతి నేలా జరుగు సమావేశంలో తెలియచేయడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా స్వచ్చీ కరణలో రాజకేయ పార్టీ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలన్నారు.

# సకాలంలో లబ్ధిదారులు ఇళ్లనిర్మాణం చేపట్టాలి.



దుగ్గిరాల, మేజర్ న్యూస్

గృహ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు పెంచడం జరిగిందని లబ్ధిదారులు సకాలంలో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని హౌసింగ్ అధికారులు కోరారు. దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గురువారం సమావేశం నిర్వహించారు. బీసీ ఎస్సీ లబ్ధిదారులకు 50,,000 ఎస్టీ లబ్ధిదారులకు 75,000 అదనంగా అందించడం జరుగుతుందని లబ్ధిదారులు నిధులను వినియోగించుకుని సకాలంలో ఇ ల్లనిర్మానం చేపట్టాలని లబ్ధిదారులను కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న తరుణంలో జూన్ 12న గృహప్రవేశాలు చేసేందుకు నిశ్చయించడం జరిగిందని, కావున లబ్ధిదారులు త్వరపడి ఇళ్ల నిర్మాణాలు చేపట్టి జూన్ 12న గృహప్రవేశాలు చేసేందుకు సమాయత్తం కావాలని కోరారు. అదేవిధంగా సొంత స్థలంలో ఉన్న లబ్ధిదారులు గృహ నిర్మాణం కోసం పీఎం ఏవై 2.0 కి సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఏవీఎస్ ఆర్ కె వి ప్రసాద్, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు , ఈఈ. య డ్ల భాస్కర్, డిఇ.షేక్ ర పుల్లా. ఖాన్ , ఏ ఈ జీవి సుబ్బారావు, ఈ ఓ పి ఆర్ డి .కే .జవహర్లాల్ నెహ్రూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు. తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యాన్ని సహించేది లేదన్నా ఎక్సేంజ్ సీఐ వెంకటేశ్వర్లు



ఈపూరు మేజర్ న్యూస్

ఈపూర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో వున్న మద్యం దుకాణాలలో మర్చి నెలలో ఆకస్మిక తనిఖీ లు నిర్వహించి మద్యం ను రసాయనిక పరీక్ష చేయు నిమిత్తం మొత్తం 09 శాంపిల్ లు తీయడం జరిగింది. అలాగే నూతన మద్యం పాలసీ వొచ్చిన ప్పటి నుండి అక్రమం గా మద్యం కలిగివున్న(బెల్ట్ షాపు) కేసులును బొల్లపల్లి మండలంలో 12, ఈపూరు మండలం లో 15, రొంపిచర్ల మండలంలో 18 నమోదు చేసి 93 లీటర్లు మద్యం సీజ్ చేయడం జరిగింది. అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి మీద 04 కేసులు, 02 సారాయి సంబంధిత కేసులు నమోదు చేయడం జరిగింది. కల్లులో ఎటువంటి కల్తీ జరగకుండా నివారించడం కోసం 10 కల్లు శాంపిల్‌లు తీసి రసాయనిక పరీక్షకు పంపడం జరిగింది. అలాగే నవోదయం 2లో భాగంగా నాటు సారాయి కి వ్యతిరేకంగా గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహనా సదస్సులు జరపడం జరిగింది. ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు సర్కిల్ పరిధిలో నాటు సారాయి, అక్రమ మద్యం, మాధక ద్రవ్యాలు మొదలగు నేరముల గురించి ఎలాంటి సమాచారం వున్నా మాకు తెలుఎ గలరు. అను ఎక్సేంజ్ సీఐ వెంకటేశ్వర్లు తెలియజేశారు అట్ట తెలిపిన వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలియజేశారు.

# చలివేంద్రాలను ప్రారంభించిన కన్నా



సత్తెనపల్లి, మేజర్ న్యూస్:

పట్టణం తాలూకా సెంటర్, కోర్టు ఆవరణ, టాక్సీ స్టాండ్, కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ డిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రాగునీటి చలివేంద్రాలు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారా యణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్‌ను దృష్టిలో పెట్టుకొని అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాజిటివ్ రిహాబ్ సెంటర్‌లో వరల్డ్ ఆటిజం దినోత్సవం





**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** వరల్డ్ ఆటిజం అవేర్‌నెస్ డే (ఏప్రిల్ 2) సందర్భంగా పాజిటివ్ రిహాబ్ సెంటర్ ఆటిజంపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా నిపుణులు ఆటిజం గుర్తింపు, చికిత్స, పిల్లల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విశదంగా వివరించారు.

**ఆటిజం గుర్తింపులో ముందస్తు జాగ్రత్తలు కీలకం**

ఈ కార్యక్రమంలో మాట్లాడిన పాజిటివ్ రిహాబ్ సెంటర్ నిపుణులు, ఆటిజం తొందరగా గుర్తించడం ద్వారా పిల్లల భవిష్యత్తును మెరుగుపరచవచ్చని తెలిపారు. "ఆటిజం బాల్యంలోనే గుర్తిస్తే, సరైన చికిత్స, థెరపీ ద్వారా పిల్లల సామర్థ్యాలను పెంచడం సాధ్యమవుతుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య నిపుణులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి" అని వారు వివరించారు.

**2013 నుంచి ప్రత్యేక సేవలు**

పాజిటివ్ రిహాబ్ సెంటర్ 2013 నుంచి ఆటిజం చికిత్సలో ప్రత్యేక సేవలు అందిస్తోంది. ఈ కేంద్రంలో అనుభవజ్ఞులైన నిపుణుల సహాయంతో పిల్లలకు అవసరమైన థెరపీ, చికిత్సలు అందించబడుతున్నాయి. "మేము పిల్లల మానసిక, సామాజిక, భావోద్వేగ పరమైన ఎదుగుదలకు తగిన విధంగా చికిత్సలు అందిస్తున్నాం. ఆటిజం ఉన్న పిల్లలకు ఎప్పటికప్పుడు అవసరమైన సహాయం అందించడం మా ప్రధాన లక్ష్యం" అని నిర్వాహకులు డాక్టర్ చేబ్రోలు సుజిత పేర్కొన్నారు. ఈ అవగాహనా కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్య నిపుణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులకు తమ పిల్లల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులు సమగ్రంగా సూచనలు అందించారు.

**ఆటిజం లక్షణాలు : తల్లిదండ్రులు గమనించాల్సిన విషయాలు**

ఇతర పిల్లలతో కమ్యూనికేషన్‌లో సమస్యలు, పరస్పర సంబంధాల్లో అవగాహన లోపం, పునరావృతంగా చేసే చర్యలు, ఆటలు, దృష్టి కల్పించడంలో సమస్యలు, కొన్ని ప్రత్యేకమైన విషయాల మీద మక్కువ పిల్లల్లోపై లక్షణాలు కనపడితే, ఆలస్యం చేయకుండా నిపుణుల సలహా తీసుకోవాలని, ముందస్తు చికిత్స వల్ల పిల్లలు మెరుగైన జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని నిపుణులు సూచించారు. ఈ కార్యక్రమం ఆటిజంపై సమాజానికి అవగాహన కల్పించడంలో ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

# వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

- ఎన్‌ఐటీ వరంగల్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ ఆసిం బికాస్ దాస్
- వడ్లమూడి విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ప్రారంభమైన నేషనల్ కాన్ఫరెన్స్ కమ్ వర్క్‌షాప్



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** ఏఐ మరియు నెట్‌వర్క్ బయోలజీ ప్రెసిషన్ థెరపీలు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎన్‌ఐటీ వరంగల్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ ఆసిం బికాస్ దాస్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని బయోటెక్నాలజీ అండ్ బయోఇన్ఫర్మేటిక్స్, స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మేటిక్స్ విభాగంలోని సీఎస్ఈ, ఏసీఎస్ఈల సంయుక్త ఆధ్వర్యంలో " రీసెంట్ కంప్యూటింగ్ ట్రెండ్స్ ఫర్ బయోఇన్ఫర్మేటిక్స్ అండ్ బయోటెక్నాలజీ" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న నేషనల్ కాన్ఫరెన్స్ కమ్ వర్క్‌షాప్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్‌ఐటీ వరంగల్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ ఆసిం బికాస్ దాస్ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా పెద్ద సవాలుగా మిగిలిపోయిన ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్య అని, ఈ రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు నెట్‌వర్క్ బయోలజీ వంటి ఆధునిక సాంకేతికతలు క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ రెండూ సమగ్ర, వ్యక్తిగతీకరించిన (పర్సనలైజ్డ్) ప్రెసిషన్ థెరపీ రూపంలో క్యాన్సర్ చికిత్సను మరింత సమర్థవంతంగా మార్చుతున్నాయని పేర్కొన్నారు. ఏఐ సాంకేతికతలు, ముఖ్యంగా డీప్ లెర్నింగ్ మరియు మెషీన్ లెర్నింగ్ విధానాలు క్యాన్సర్ నిర్ధారణలో మరింత ఖచ్చితత్వాన్ని అందించడం, అలాగే మరింత వేగంగా చికిత్సా ప్రణాళికలను తయారుచేయడంలో సహాయపడుతున్నాయని వెల్లడించారు. ఏఐ ఆధారంగా రోగి యొక్క వయస్సు, జన్యు మరియు ఆరోగ్య చరిత్ర ఆధారంగా అప్‌డేటెడ్ చికిత్సా ప్రణాళికలు రూపొందిస్తాయన్నారు. నెట్‌వర్క్ బయోలజీ అనేది జీవశాస్త్రం యొక్క సంబంధిత అంశాలను (జెనెటిక్స్, ప్రోటీవోమిక్స్, మెటాబోలిక్స్) అనుసంధానించి, క్యాన్సర్ వంటి రుగ్మతలను విశ్లేషించడానికి సహాయపడే ఒక శాస్త్రంగా ఎదుగుతోందన్నారు. ఈ టెక్నాలజీలు త్వరలో మరింత అభివృద్ధి చెందుతుండటం వలన, క్యాన్సర్ చికిత్సలో మరింత విజయాలను సాధించడం నిజంగా సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన పుదుచ్చేరిలోని ఐసీఎంఆర్ వెక్టర్ కంట్రోల్ రీసెర్చ్ సెంటర్ సైంటిస్ట్ సీ, డాక్టర్ నంద కుమార్ యెల్లపు మాట్లాడుతూ కంప్యూటేషనల్ వైద్య విజ్ఞానం సమ్మిళితంగా, వ్యక్తిగత వైద్య శాస్త్రాన్ని మరింత అభివృద్ధి చేస్తూ, ప్రతి రోగికి అనుకూలమైన చికిత్సను అందించే దిశగా నడుస్తోందన్నారు. ఈ రంగంలో మరిన్ని పరిశోధనలు, అధునాతన సాంకేతికతల అభివృద్ధి మెరుగైన ఆరోగ్య సంరక్షణకు దారి చూపుతాయని వెల్లడించారు. పెద్దసంఖ్యలో డేటాను మానవ మేధస్సుతో విశ్లేషించడం కష్టసాధ్యమని, కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్, బయోఇన్ఫర్మేటిక్స్ వంటి కంప్యూటేషనల్ టూల్స్ ఉపయోగించి జన్యు వ్యక్తీకరణ నమూనాలను గుర్తించడం, వ్యాధుల మూలకారణాలను అంచనా వేయడం, వ్యాధి నిర్ధారణను మరింత ఖచ్చితంగా చేయడం సాధ్యమవుతోందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన గుజరాత్‌లోని బేస్‌సాల్వ్ ఇన్ఫర్మేటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఆదిత్య నారాయణ్ సరంగి మాట్లాడుతూ కంప్యూటేషనల్ వర్క్‌ఫ్లో మరింత స్వయంచాలకంగా మారుతూ, వేగవంతమైన మరియు ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణను అందించే విధంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ ఆధునిక జీవసాంకేతిక పద్ధతులు భవిష్యత్తులో ఆరోగ్య సంరక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి తీసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు — సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి — దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు — మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య — వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
జి.ఏలియా — ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
వి.వెంకటరెడ్డి — బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
బి.సాంబశివరావు — రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ — దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు — పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ — ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ — నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ — శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి — నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
పి.మణికంఠ — మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ — మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
పి.వెంకటేశ్వర్లు — దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ — వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ — గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ — నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు — మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు — యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
పి.ఆనంద్ — వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు — మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ — నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు — గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.